


# ఏకో టూరిజం స్పాట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ■ పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మహిళా అనేది ప్రకృతి ప్రతిగా అందానికి నిర్వచనం ఇంటికి దీపం ఇల్లాలు అమృతాన్ని వర్షించే అమ్మగా అనునాయించే అక్కగా అనురాగాన్ని పంచే చెల్లిగా ఆత్మీయతను కురిపించే భార్యగా ఆమె ఒక కుటుంబానికి ఎంత సుపరిచితురాలో మహిళలకు మన దేశంలో అంత ప్రాధాన్యత ఉందని, మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని బొజ్జగుప్ప ఏకో టూరిజం స్పాట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనదని, పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తమ హక్కులను కాపాడుకోవడానికి ముందుండి ఎన్నో విజయాలు సాధించారని ఒక టీచర్ గా, డాక్టర్ గా, పోలీస్ ఆఫీసర్ గా, పైలట్గా రైతు కూలీగా ఇంటి పనులు చేసే పని మనిషిగా ఇలా అన్ని హోదాలలో కూడా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నది మహిళలే అని అన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సముచిత స్థానాన్ని అందించారని మనం నిత్యం ఆరాధించే విద్యా శక్తి జ్ఞాన శక్తి స్వరూపురాలైన అమ్మవారు కూడా స్త్రీలే అని, స్త్రీని ఒక దేవతలా చూడడం ఆమెను జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోనే జీర్ణించిపోయిందని అన్నారు. బొజ్జుగుప్ప గ్రామంలోని గిరిజనులు చాలా కష్టజీవులని టూరిజం స్పాట్గా ఏర్పాటు చేయడానికి ఎంతో శ్రమించి ముందుకు వచ్చారని, సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న మన భద్రాచలంలో ఎంతోమంది టూరిస్టులు వస్తూపోతూ ఉంటారని వారికి మన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు గిరిజన వంటకాలు తెలిసే విధంగా చేయడం కోసం ప్రయత్నం చేశామని అందుకు చాలావరకు సత్ఫలితాలు పొందామని అన్నారు. గ్రామాలలో సహజంగా పండే కరక్కాయలు ఇప్ప పూలు వాటిని అందంగా డిజైన్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి వాటి ప్రాచుర్యాన్ని తెలపడం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మాట్లాడుతూ మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని, సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. సమాజంలో పురుషులతోపాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని, విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని, అమ్మాయిల చదువు ప్రతి కుటుంబానికి వెలుగు ఇస్తుందని, తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛని ఇస్తూ మంచి విద్యను అందించాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని, ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం చాలా అవసరం అని, పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులను సన్మానం చేశారు. దిగ్విజయంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని కూడా జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు సన్మానించి అనంతరం గిరిజన మహిళలు తయారుచేసిన రాగిజావను సేవించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి ఉపాధ్యక్షురాలు సుధారాణి మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి

జిల్లా అనుబంధం

09 మార్చి ,2025 ఆదివారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


# మహిళా దినోత్సవం రోజు

## మందు పాతర పేలి మహిళకు తీవ్ర గాయాలు

**చర్ల మార్చి 8 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే దండకారణ్యంలో రాంపురం గ్రామంలో స్థానిక మహిళ రహదారిపై వెళ్తున్న క్రమంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి తీవ్రంగా గాయపడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతమైన బీజాపూర్ జిల్లా రాంపురం గ్రామ రహదారిలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఓ మహిళ తీవ్రగాయాలపాలైంది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా రాంపురం గ్రామానికి చెందిన కుంజ పాండే అనే యువతి మూడు రోజుల క్రితం కట్టెల కోసం అడవికి వెళ్లింది. ఈ క్రమంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర మీద కాలు వేయడంతో అది పేలి తీవ్రంగా గాయపడింది. తిరిగి రాంపురం నుంచి రావడానికి రోడ్డు మార్గం



లేకపోవడంతోసహాయం కోసం ఎదురు చూసినట్లు తెలుస్తోంది. స్థానికుల సహాయంతో తెలంగాణ సరిహద్దు ప్రాంతానికి తరలించడంతో అక్కడి నుంచి అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు

## ■ ఎమ్మెల్యే ఆదినారాయణ



**దమ్మపేట మార్చి 8 నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శనివారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు. మహిళలు ఎంతో మార్పు చెందిన ఈ ఆధునిక ప్రపంచంలో కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్రబిందువులుగా నిలుస్తున్నారన్నారు చరిత్రను



పరిశీలిస్తే రాణి రుద్రమదేవి సావిత్రీబాయి ఫూలే ఇందిరాగాంధీ లాంటి అనేకమంది తమ ప్రతిభతో ధైర్యసాహసాలతో అంకితభావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు సమాన అవకాశాలు అందిస్తూ ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈసందర్భంగా తెలిపారు.

# పేదల పెన్నిధి రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం, నవభూమి మార్చి 8:** పిండిప్రోలు గ్రామ సర్పంచి ఎంపీటీసీ పేద ప్రజల పెన్నిధి ఆదర్శ ప్రజా ప్రతినిధి,రైతు కూలీల పోరాటంలో జీవితాన్ని దార పోసిన కామ్రేడ్ రాయల్ నాగేశ్వరరావుకు మాస్ లైన్ ఆఫీసులో శనివారం ఆయన ఎనిమిదో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల్ నాగేశ్వరావు నివాళు లర్పించడం అంటే కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడమేనని ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు రాయల్ నాగేశ్వరరావు జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసి వారి అన్నల అడుగుజాడల్లో తూదకంటూ నడిచిన మహనీయుడు అని ఆయన అన్నారు. వారసత్వంగా వచ్చిన ఆస్తిని కూడా విప్లవోద్యమం కోసమే రంగరించిన ఆదర్శమూర్తి అని అన్నారు జిల్లాలో తిరుమల పాలెం సమితి పరిధిలో రాయల్ నాగేశ్వరరావు గారి పోరాటాలతో ప్రజలకు స్వేచ్ఛ వాయువులు లభించాయని ఈ సందర్భంగా కొంనీ ఆడారు రేపు జరిగే రాయల సుభాష్ చంద్రబోస్ స్ తొమ్మిదవ వర్ధంతి సభను ఈ సందర్భంగా బైక్ ర్యాలీను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ కొల్లేటి నాగేశ్వరరావు శిరోమణి ఝాన్సీ లలిత మంగతాయి శోభ ఆజాద్ వెంకటేష్ కే శ్రీను అశోక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై

### ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

### సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం



**బూర్గంపాడు మార్చి 8 నవభూమి:** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాండవ రామనాథ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్ దళిత ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచారానికి పాల్పడిన నిందితుడుపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో దళిత ఆశ వర్కర్‌పై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న చట్టాలు మహిళలకు రక్షణగా ఉన్న చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి అన్నారు. మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ పై అత్యాచారం వేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, అత్యాచారానికి గురైన ఆశ వర్కర్ కుటుంబానికి అట్రాసిటీ అత్యాచారం చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మహిళలే ఈ సృష్టికి ప్రధానమని మహిళలకు అన్నిటిలోనూ సమానమైన హక్కు కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పలికి నేను తిరీస్, సీనియర్ నాయకులు సార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆశ మిడ్ మీల్స్ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు

# ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 8 :** ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ నాగరిక సమాజంలోనూ మహిళలకు పురుషులతో సమానమైన గుర్తింపు దక్కటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనులలోను మహిళలకు ఒక రేటు పురుషులకు మరొక రేటు ఇవ్వటం ద్వారా ప్రభుత్వమే వివక్ష చూపుతోందన్నారు. సమాన పనికి సమాన వేతనం ప్రైవేట్ రంగంలోనూ ఉండాలన్నారు. మహిళల ప్రాధాన్యతను తగ్గించడం వలన పురుష సమాజమే వెనకబడి పోతుందన్నారు. పిల్లలకు తల్లి మొదటి గురువు అని చదువుల్లో వారికి అగ్ర తాంబూలం ఉండాలన్నారు. విద్యావంతురాలైన మహిళ తన సంతతిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందన్నారు. సత్తుపల్లి మండల సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు మాట్లాడుతూ మహిళలకు నేటి సమాజంలో రక్షణ కరువైందన్నారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అన్నారు. ఎఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెల్లగారపు రామారావు మాట్లాడుతూ కార్మిక చట్టాల్లో మహిళలపై ఉన్న చిన్న చూపు లో మార్పులు రావాలన్నారు. మహిళల కష్టాన్ని సమాజం గుర్తించాలన్నారు. ఏ ఐ టి యు సి జిల్లా కమిటీ సభ్యులు మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు మహదేవ లక్ష్మి మాట్లాడుతూ పురుషులతో సమానమైన గుర్తింపు లభించినప్పుడే మానవ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కుంట వెంకమ్మ, పొదిలి సావిత్రి, జరీనా, శ్రీలక్ష్మి, జక్కంపూడి వెంకటలక్ష్మి, జి రాజ్యలక్ష్మి, రాఘవమ్మ, సత్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితతోనే సమాజ అభివృద్ధి

- ఎస్పీ రోహిత్ రాజు
- జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం
- శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:**–జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు మరియు పోలీస్ కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.










# అడవిలో మంటలు: ఫలించని ఫైర్ లైన్ పనులు

**జన్నారం–నవభూమి:** వేసవిలో అగ్ని ముప్పుకు అడవి దగ్ధమవుతుంది. టైగర్ జోన్ లో అడవి, వన్యప్రాణుల రక్షణ కోసం ఎన్నో చర్యలు. తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గత పదిహేను రోజులుగా అక్కడక్కడ అడవిలో మంటలు చెలరేగుతున్నాయి. కడెం, జన్నారం, ప్రధాన రహదారి పక్కన ఉడుంపూర్, ఇంధన పెల్లి లో అడవిలో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటివరకు చేపట్టిన ఫైర్ లైన్ పనులు ఫలితం ఇవ్వలేదు. రెండో దశ చేపట్టే ఫైర్ లైన్ పనులపై ఇప్పటికి దృష్టి సారించలేదు దీనివలన అడవిలో చెలరేగుతున్న మంటలకు అటవీ సంపద బుగ్గిపాలవుతుంది. మేత కరువవడంతో వన్యప్రాణులు ఆహారం, ఆవాసల కోసం విలవిలాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2012లో టైగర్ జోన్ 42 వ సంరక్షణ కేంద్రంగా ప్రకటించింది. కవ్వాల్ అభయారణ్యాన్ని పులుల రక్షణ కోసం ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. 892, 23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కోర్ ఏరియాగా1123,212 చదరపు కిలోమీటర్ల మేర విస్తీర్ణాన్ని బఫర్ ఏరియాగా గుర్తించి టైగర్ జోన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రతి ఏడాది



వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికైనా టైగర్ జోన్ లో మంటలు వ్యాపించకుండా అడవి, వన్యప్రాన్ల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# పాల్వంచ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి

## సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వెంకన్న 2005 - 2012 సంవత్సరం వరకు పాల్వంచ సొసైటీ డైరెక్టర్ గా వున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామం లోని ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ రౌతు రామారావు, ప్రముఖ న్యాయవాది అంబేద్కర్, ప్రభాకర్, సూరయ్య, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ్ మెమోరియల్ టోర్నమెంట్ రన్నర్స్‌గా న్యూ స్టార్స్



**రుద్రంపూర్ మార్చి 8 నవభూమి:** కొత్తగూడెం సాధన గ్రౌండ్లో నిర్వహించిన శ్రావణ్ మెమోరియల్ టోర్నమెంట్ రన్నర్స్ గా న్యూ స్టార్స్ టీం నిలిచినది. న్యూ స్టార్ కొత్తగూడెం టీం గుమ్మడి నిశాంత్సి సి. యుగంధర్, కట్టా లక్ష్మణ్, బాల ఎస్ ఆర్ టి, అర్జున్, వర్ధన్, సాయి, రియాజ్, దీవెన్ , అఖిల్, తరుణ్ జోషి, రియాజ్, దిలీప్, విశ్వనాథ్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అన్నపురెడ్డిపల్లి మర్చి 8 నవభూమి:** మండల కేంద్రములో వేసి ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికని శనివారం నాడు ఎమ్మెల్యే జరే ఆదినారాయణ ఫారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు, దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# బాబూ క్యాంప్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:**-ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బాబూ క్యాంప్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు నీరజ అధ్యక్షతన ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మొక్కల రాజశేఖర్ పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఆనేక రంగాలలో ఉన్నత పదవులు నందు పనిచేస్తున్నారని, సాధికారత, సమానత్వం, అభివృద్ధినీ సాధించేందుకు మహిళలు మరింతగా రాణించాలన్నారు. హెచ్ ఎం నీరజ మాట్లడుతూ మహిళలు, బాలికలు, పసి పిల్లలపై జరుగుతున్న అనేక అమానుషపు హింస దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని, చట్టాలను కఠినతరంగా రూపొందించి అమలు చేయాలని అన్నారు. మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లో పనిచేస్తున్న 16 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో, స్వీట్ బాక్సులు, పెన్నులు, గులాబీ మొక్కలను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చందర్ రావు, దస్తగిరి, వెంకటేశ్వర్లు, భీమా, మహిళా ఉపాధ్యాయులు సునందిని, రమాదేవి, సౌందర్య, సరోజినీ, పుష్పరాణి, సీత, సాలుకు, శైలజ, వెంకట లక్ష్మీ, తిరుపతి, స్టెల్లా, సత్యవేణి, సిందు, నాగమణి లు పాల్గొన్నారు

# మహిళలను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత వీరబాబు





**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమాజంలో సేవలు అందిస్తున్న అలాగే స్వచ్ఛంద కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్న మల్లెల ఉషారాణి, మునిలా,కొచ్చర్ల కమలా రాణి, మరికొందరు మహిళలను సన్మానించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ఇవాళ మహిళలను గౌరవించడం జరిగిందని అన్నారు. రేణుక చౌదరి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు గృహహింస మరియు వరకట్నం వేధింపులు చట్టం అనేక చట్టాలను మహిళలకు మేలు చేయడంలో రేణుక చౌదరి పాత్రమరువలేనిది అని అన్నారు. రానున్న కాలంలో మహిళలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమల్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెక్రెటరీ మెట్టల సైదుబాబు, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# సమష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం






**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయలక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, నిర్మల, గోనె మణి, పల్నాటి వీణ, షహీన్ గారు, షమీన, పోలమూరి ధనలక్ష్మి, శాంతి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# లంక మల్లారంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు మార్చి 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో పూనం కృష్ణ, పాయం అద్దెమ్మ, పాయం అలివేలు సొంత స్థానాలలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు ఉంటాయని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు శివ సైదులు కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









# శాస్త్ర విజ్ఞానంలో సృజనాత్మకతను చాటిన బేబీమూన్ విద్యార్థులు



**ఖమ్మం, నవభూమి మార్చి 8:** ఖమ్మం నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో శనివారం పాఠశాల ఆవరణలో సర్ సివి రామన్ సైన్స్ ఫెయిర్ ను ఇన్స్పెక్టర్ ఆఫ్ స్పెషల్ బ్రాంచ్ రాజారెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని అద్భుతమైన పిల్లల నృత్య కళారూపకాలతో స్వాగత సుమాంజలితో సుమధుర సుమాల స్వాగత పలుకులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక విద్య దశ నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కేసావీరన్న మాట్లాడుతూ బేబీమూన్ విద్యా ప్రస్థానంలో ఎన్నో మైలురాయిలు దాటామని ఎందరో ఆణిముత్యం లాంటి తమ పూర్వ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లో స్థిరపడి డాక్టర్లుగా లాయర్లుగా సైంటిస్టులుగా విద్యావేత్తలుగా ప్రొఫెసర్లుగా వివిధ రంగాల్లో తమ ప్రతిభ పాఠవాలను చాటుతూ ఖండాంతరాలలో పాఠశాల యొక్క పేరు ప్రతిష్టలను ఇనుమడిబజేస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ మోడల్స్ తమలో దాగివున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని సృజనాత్మకతను అబ్బుర పరిచేలా ఆహుతులను ఆలోచింపజేశాల ఉన్నాయన్నారు. ఆధునిక మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రం ఎంతో అవసరమని ప్రపంచం గురించి మనకు తెలియని అనేక రహస్యాలను ఒక పద్ధతి ప్రకారం సైన్స్ తెలుపుతుందని ఉద్బోధించారు సమాజంలో మానవుడు నెగ్గాలంటేసైన్స్ కు ఎంతో ప్రాముఖ్యం ఉందని చెప్పారు . తాత్విక పునాదిపై సైన్సు ఏర్పడినట్లయితే అనేక అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ ఈ యుగం సైన్సుదని అది మానవజీవ మనుగడకు ఎంతో సహాయపడుతుందని శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మానవ మనుగడకు ఉపయోగపడేలా ఉండాలని అది మానవ వినాశనమునకు దారి తీయకూడదని సూచించారు. మరో ముఖ్య అతిథి ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అనోక్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రాథమిక విద్య స్థాయి నుంచి విద్యార్థులు పెంపొందించుకోవడం వలన భవిష్యత్తులో సాంఘిక సమస్యలు అధిక జనాభా దారిద్రయం అందరికీ విద్య ఆహార సమస్యలు విశ్వ రహస్యాలు అన్నిటి కూడా శాస్త్ర జ్ఞానం పరిష్కారం చూపిస్తుందని ఉద్బోధించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్న లకు సైన్సుసమాధానం చెబుతుందని సత్యాన్వేషణ పద్ధతి జీవన విధానం సైన్సు బోధిస్తుందని పరిశీలనా ఆత్మదృష్టిని నేర్పిస్తుందని తెలిపారు. సహజ సంపాదన సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలో మనకు సైన్సు తెలుపుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల సైన్స్ మోడల్స్ ముఖ్యంగా లేజర్ ప్రొటెక్షన్ సిస్టం ఫర్ ఫీల్డ్స్ స్మార్ట్ డెలివరీ గేట్ ఎర్త్వేక్ అలారం వాటర్ క్వాలిటీ మెయింటైనింగ్ సిస్టం స్మార్ట్ అగ్రికల్చర్ మోటర్ రెయిన్ ప్రొటెక్టర్ ఫర్ అగ్రికల్చర్ ఫీల్డ్స్ విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మేళవించి ప్రదర్శించిన అనేక కళారూపాలు ఆహుతులతో పాటుగా ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంను విజయవంతం గా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కన్వీనర్ గురవయ్యకు సైన్స్ఉపాధ్యాయులకు తదితర ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఈ సందర్భంగా మేనేజ్మెంట్ తమ హృదయపూర్వక అభినందనలు తెలిపారు . తదనంతరం సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులందరికి సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అశ్వారావుపేట రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక







**అశ్వారావుపేట టౌన్ మార్చి 8 నవభూమి:**–అశ్వారావుపేట మున్సిపాలిటీగా అవతరించిన సందర్భంగా సిపిఐ అశ్వారావుపేట రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏడుగురు సభ్యులతో కూడిన నూతన కమిటీ లో గన్నిన రామకృష్ణ గౌరవ అధ్యక్షులు సయ్యద్ జైనలావుద్దీన్ ప్రధాన కార్యదర్శి, దాచేపల్లి వీరభద్రం కోశాధికారి, కలపాల అంజి అధ్యక్షుడు, నూకవరపు వెంకటరమణ వైస్ ప్రెసిడెంట్, అల్లాడి రామకృష్ణ ఉపాధ్యక్షులు, మూతినేని సుబ్రహ్మణ్యం సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ నూతన కమిటీలో ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలోని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పనిచేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, రైతులతో మమేకమై వారి సమస్యలపై పోరాటం చేయాలని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, అదేవిధంగా నూతన నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ నూతన కమిటీలు ఎన్నికైన ప్రతి ఒక్కరు రైతుల సమస్యలపై చురుకుగా పని చేయాలి అన్నారు. ఈనెల 19న రైతు సమస్యలపై పాల్వంచ మండలం జగన్నాధపురం లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట టౌన్ సెక్రెటరీ నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వారావుపేట జాయింట్ సెక్రటరీ లు జోగి రాజు, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం,మహిళా సంఘం నాయకులు సత్యవతి, కనితి శ్రావణి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి, షేక్ రసూల్ బీ, రైతు సంఘం నాయకులు సయ్యద్ జైనులావద్దీన్, నూకవరపు వెంకటరమణ, మూతి నేను సుబ్రహ్మణ్యం, కలపాల అంజి,ఏఐటీయూసీ నాయకులు షేక్ అబ్బాస్ రైతు సంఘం, సిపిఐ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది: మంత్రి జూపల్లి

**వీపనగండ్ల, మార్చి 9 నవభూమి–** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గ్రామ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలు చెప్పేటప్పుడు మంత్రి సమస్యలు విన్నారు. ఇటీవల సి.సి రోడ్లకు, మురుగు కాల్వల నిర్మాణం కోసం, మిషన్ భగీరథ త్రాగునీరు పైప్ లైన్ నిర్మాణం పనులకు కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సింగోటం గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కాలువ నిర్మాణాలను త్వరగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామంలోని రైతుల పంటలకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు ఇవ్వాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు చెప్పిన సమస్యలను ఓపికతో



విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని త్రాగునీరు సాగునీరు సమస్యలు లేకుండా చూడాలని అధికారులతో..

# ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**భద్రాచలం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** జగిత్యాల లో శివరాత్రి పండుగ సందర్భంగా విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న ఆశా వర్కర్ పై అత్యాచారం చేసి, దాడికి గురి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిఐటియూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జిలకర పద్మ లు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. శివరాత్రి పండుగ సందర్భంగా విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న ఆశా వర్కర్ పై జగిత్యాలలో అత్యాచారం చేసి దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం విధులు నిర్వహిస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు లలిత, రమాదేవి, శివమ్మ,పాప,మమత, మద్దతు తెలిపిన ఐద్వా నాయకులు లక్ష్మి, లీలావతి, పూర్ణ, కనక శ్రీ, రమణ, సుబ్బలక్ష్మి నాగలక్ష్మి, అజయ్ కుమార్, డి రాఘవయ్య, ఆది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య



**ఖమ్మం నవభూమి మార్చి 8:** మహిళలు అన్నిరంగాలలో రాణిస్తూ అభివృద్ధి చెందాలని శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అన్నారు. స్థానిక మమత హస్పటల్ రోడ్డు నందు గల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయి మాట్లాడుతూ మొదటగా మహిళల దినోత్సవము శ్రామిక దినోత్సవంగా వేరువేరు దేశలలో వేరువేరు తేదీలలో జరుపుకునేవారు అని, కాని న్యూయార్క్ లో జరిగిన మహిళల సమవేశానంతరం అది మహిళాదినోత్సవంగా మార్చి 8న రుపుదిద్దుకుంది అని పేర్కొన్నారు, నేడు మహిళలు వివిధ రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతున్నారన్నారు. సాంకేతిక విప్లవానికి ధీటుగా మహిళలు రాణిస్తున్నారని, సమాజంలో స్త్రీశక్తి అధ్భుతమైనదని ఆమె అన్నారు. రాజకీయ, విద్య, వ్యాపార, ఉద్యోగ, సామాజిక సేవా కార్యక్రమాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని ఆమె పేర్కొన్నారు. తమ విద్యాసంస్థలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అనంతరం మహిళలను బొట్టు, గంధంతో సత్కరించి క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డి.జి.యం. చేతన్ మాదుర్, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, జి.నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్ మరియు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సయ్యద్ మియాజానీ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట రూరల్ మార్చి 8 నవభూమి:** ప్రతి ఒక్కరి జీవితంలో మహిళ ఒక ముఖ్య భూమిక పోషిస్తుంది.ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా మహిళ ప్రాధాన్యత మరిపించలేనిది. కాబట్టి ప్రతి ఒక్కరూ మహిళ ప్రాధాన్యతను గుర్తించి వారిని గౌరవించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. శనివారం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వరావుపేట కేంద్రంలోని సయ్యద్ మియాజాని భవన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా కామ్రేడ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సయ్యద్ మియా జానీ భవన్ లో కేక్ ను కట్ చేసి పరస్పర శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్క మహిళ ముందుకు వచ్చి పోరాటాల ద్వారా న్యాయం జరిగేలా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి, కనితి శ్రావణి, పి దుర్గ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్య కుమారి, షేక్ రసూల్ బి, ఎం దుర్గ, వేమన లక్ష్మి సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు...

# మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి

### ■ ఖమ్మం నగరంలో పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో శ్రామిక మహిళా దినోత్సవం







**ఖమ్మం, నవభూమి మార్చి 8:** మహిళలపై జరుగుతున్న దాడులకు, ఆత్యాచారాలకు, కుల దురహంకార, పరువు హత్యలకు వ్యతిరేకంగా మహిళా దినోత్సవ స్ఫూర్తితో ఉద్యమించాలని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, సరిత క్లినిక్, కొత్త బస్టాండ్ మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినం ఆవిర్భవించి 114 సంవత్సరాలు గడిచిన నేటికీ మహిళలకు రక్షణ లేనటువంటి స్థితి నెలకొందన్నారు. మహిళలు తమ రక్తాన్ని చిందించి సాధించి నా హక్కుల రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేవలం ఒక్క రోజుకే పాలకులు పరిమితం చేస్తున్నారు కానీ మహిళా సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. రోజు రోజుకు మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల పసిపాపల నుండి పండు ముసలి వరకు ఎవరికీ రక్షణ లేదు మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కును చట్టాలు నామమాత్రంగా కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. సమాజంలో కులరక్కసిని, మతోన్మాదాన్ని, పెంచి పోషిస్తూ ప్రజలలో అసమానతలు, అనైక్యతను సృష్టించడమే కాక మహిళలపై మరింత అణిచివేతకు మోడీ ప్రభుత్వం ఉసిగొల్పుతోందన్నారు. ఈ పరువు హత్యలకు వ్యతిరేకంగా మహిళలోకం నడుము బిగించి ఆడదంటే అమలు కాదు సబల అని సవాల్ చేస్తూ ఉద్యమించాల్సినటువంటి తరణం ఆసన్నమైందని మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి మంగతాయి, ఉపాధ్యక్షులు ఝాన్సీ, సహాయ కార్యదర్శి శోభా , కోశాధికారి పూలమ్మ, జిల్లా నాయకులు చైతన్య, అనసూయ, వసుమతి, సత్యవతి పరిమళ, వెంకట నరసమ్మ, ఇస్లావత్ స్వాతి లాలమ్మ, సరోజిని, స్వాతి, నీల, లక్ష్మి, జాస్మిన్, శారద, అనిత, , రేణుక, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో మహిళా దినోత్సవం



**ఖమ్మం నవభూమి మార్చి 8:** మహిళా దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ యలమూడి కావ్య చంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థునులు సినిమాలకు టీవీలకు సోషల్ మీడియాలో వచ్చే అనేక రకాల అంశాలకు ఆకర్షితులవుతున్నారని అలాంటి ఆకర్షణ వల్ల జీవితంలో చాలా నష్టపోవడం జరుగుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సినిమాల్లోనూ లేదా సీరియల్స్ లోను ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ లోను వచ్చే అంశాలు ఏవి కూడా నిజాలు కావని అవి నిత్యజీవితంలో ఆచరణకు చాలా దూరంగా ఉంటాయని వాటిపట్ల ఆకర్షితులై విద్యార్థినీ, విద్యార్థులు జీవితాల్ని ఇబ్బందులకు గురి చేసుకోకూడదని సూచించారు. అంతేకాకుండా విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఏదైతే ఒక విషయాన్ని నేర్చుకుంటున్నాము ఆ విషయాన్ని మరల మరల కనక మననం చేసుకుంటే అది ఎప్పటికీ గుర్తుంటుందని అలా ప్రతి సబ్జెక్టు మీద మంచి పట్టు సాధించవచ్చని సూచించారు అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల యొక్క ఆశలను తీర్చాల్సిన బాధ్యతుందని శ్రమ ఎప్పుడూ విజయాన్ని అందిస్తుందని కాబట్టి లక్ష్యాన్ని సాధించేంతవరకు మనం విశ్రమించకూడదని అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం కష్టాలను భరించేటువంటి శక్తిని మానసికంగా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ సమాజంలో ఉండే అన్ని అంశాలు పట్ల జాగరుకులై ఉండి వారు వారి విద్య అంశాలను పరిగణనలోకి తీసుకుని అందులో మంచి పట్టు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వెంకటేశ్వరస్వామి వారికి ఘనంగా ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి8:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం,స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.స్వామివారి సాలగ్రామ మూలవిరాట్ కు పంచామృతాలతో పూజ లు నిర్వహించి పుష్పాలతో,ముత్యాల కవచ అలంకారంతో శోభాయమానము గా స్వామివారిని అమ్మ వార్లను అలంక రించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారి నిత్యకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య,కృష్ణ ప్రసాద్,అర్చకులు వెంకటరమణ, రఘురామకృష్ణ శాస్త్రి,రామకృష్ణ శాస్త్రి ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం,నవభూమి, మార్చి 8:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల వితరణతో అన్నదాన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీవేంక టేశ్వర అన్నదానసేవాసమితి ఆధ్వర్యం లో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. అన్నదానం చేయదలచిన భక్తులు సేవా సమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్య క్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్,గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, కాకుమాను లీలాకృష్ణ,సేవాసమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలు కల్పనా రెడ్డి

**వీపనగండ్ల, మార్చి 9 నవభూమి-** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గురుకుల పాఠశాలలో మార్చి 8 జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు కొల్లాపూర్ బిజెపి పార్టీ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు మేడిపల్లి కల్పనా రెడ్డి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయురాలను శాలువలతో ఘనంగా సన్మానం చేశారు.

## పురుషులకు దీటుగా మహిళలు

# అన్ని రంగాల్లో సమర్ధవంతంగా రాణించాలి

- మహిళలు చట్టాల, ఆరోగ్యం పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి
- డాక్టర్ బివిఎన్ చైతన్య.
- మహిళా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ
- మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు








**పాల్వంచ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మహిళలందరూ పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణించాలని శ్రీకాంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి వి ఎన్ చైతన్య పిలుపునిచ్చారు. సిపిఐ అనుబందం మహిళ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాల పట్ల, ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేటి సమాజంలో వివాహ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. యుక్త వయసులో ఆకర్షణలకు గురి కాకుండా సరైన జీవన మార్గాన్ని అనుసరించడం ఎంతో అవసరమని అన్నారు. తల్లితండ్రులు తమ కూతుర్లను చదువు వైపు అడుగులు ముందుకు సాగేలాగా చొరవ చూపాలని, ప్రతి మహిళ ఆర్థిక సౌలంబన దశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వివేకా సింధు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీశంశెట్టి పద్మజ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై, ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల కోసం ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 అని, ఈ మార్చి 8 మహిళా హక్కుల సాధన దినోత్సవంగా ప్రపంచ దేశాల్లోని మహిళలు జరుపుకుంటున్నారన్నారు. ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉనారని, మహిళా సాధికారత అని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతుదని విమర్శించారు. 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దాన్ని 2026 అమలు చేస్తావని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని అన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు మహిళలపైన హింస, అత్యాచారాలు, హత్యలు నేపథ్యంగా పరిపాలన కొనసాగుతా ఉందని అన్నారు, మనుధర్మ భావజాలాన్ని ప్రచారం చేస్తున్నటువంటి ప్రభుత్వాల నీడలో మహిళలకు రక్షణ లేదని సోషలిజం సాధించినప్పుడే నిజమైన మహిళా విముక్తి కలుగుతుందని అన్నారు. శ్రామిక మహిళలుకి చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నారని, శ్రామిక మహిళలకి కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు 100 రూపాయలు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం, సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళలు, పేద, మధ్యతరగతి మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కేకే కట్ చేసి, పలువురు శ్రామిక మహిళలను మున్సిపల్ కార్మికురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకులు గాలి పద్మ, లక్ష్మి, మేరమ్మ, హైమా, సింధు, లక్ష్మి, పి పద్మ, రమ, నాగమణి, ఈశ్వరమ్మ, బాదమ్మ, అమ్మి, భాను, ఊక లక్ష్మి, హేమలత, వాడే లక్ష్మి సర్పలక్ష్మి మాజీ సర్పంచ్ వగెల పద్మ, రాజమ్మ, ముత్తమ్మ మల్లమ్మ సుశీల విజయ కుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ త్రివేణిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**పాల్వంచ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ లో గల త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఉత్సహంగా శనివారం జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ నేత్రత్వంలో పాఠశాల మహిళా ఉపాద్యాయునులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నేతాజీ మాట్లాడుతూ సృష్టిలో అతివకు ఉన్న స్థానం చాలా అమూల్యమైనదని, ఆ స్థానానికి సరిసమానంగా ఎవరూ లేరని పాఠశాల ఉపాద్యాయునులను, విద్యార్థుల తల్లులకు ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చేలా పాఠశాల ఉపాద్యాయునులకు, విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రధానం చేసారు. తరువాత మహిళా ఉద్యోగులంతా ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి కవిత ఇంచార్జ్ సురేష్, పాటశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా నిర్మల కుమారిని సన్మానించిన అన్నదాన సేవా సమితి





**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 8:** -అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమలాపురం గ్రామానికి చెందిన ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత, జమలాపురం కీర్తిని, స్వామివారి ప్రతిష్టను రెండు తెలుగు రాష్ట్రాల్లో చెప్పుకునే విధంగా అత్యంత భారీ వ్యయంతో శ్రీ వకుళామాత స్టేడియం నిర్మించి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అందించిన తుళ్లూరు నిర్మల కుమారిని, గ్రామ మాజీ సర్పంచ్ మూల్పూరి స్వప్న ని శ్రీ వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యం లో శనివారం శ్రీవెంకటేశ్వర సేవాసమితి అన్నదానసత్రంవద్ద ఘనంగా సన్మానించా రు.నిర్మలకుమారి దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని అభివృద్ధికార్యక్రమాలు జరగాలని సేవాసమితి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కే లక్ష్మి,వెంకటరమణ,ఎల్ సరోజిని,సీత,కమల,మల్లిక,కీర్తన,సుధ, కృష్ణవేణి,వెంకటరవమ్మ,పాప లక్ష్మి, నాగమల్లేశ్వరి,శ్రీ లక్ష్మి,అన్నదాన సేవా సమితి సభ్యులు ఎల్వి నారాయణరెడ్డి, బొబ్బ కిరణ్,లీలా కృష్ణ,చొప్పవరపు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాం సాగర్ నీళ్లను పాఖాల చెక్ డ్యాంలోకి వదలాలి



**గార్ల, నవభూమి, మార్చి 8:** పాకాల ఏటిలోకి శ్రీ రాం సాగర్ జలాలు విడుదల చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రైతులు శనివారం గార్ల సమీపంలోని పాకాల ఏరు చెక్ డ్యాం పై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి రైతులు వరి పొలాలను సాగు చేస్తున్నారని, ప్రస్తుతం పాకాలేటిలో చుక్క నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. దీంతో రైతులకు అపార నష్టం కలుగుతుందన్నారు. గత ఫిబ్రవరి నెల నుండి పాకాల చెక్ డ్యామ్ లో నీరు ఎండిపోవడంతో పశు పక్షాదులకు, పంట పొలాలకు నీరు లేక అల్లాడిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి శ్రీరామ్ సాగర్ కాలువ నీళ్లను గార్ల పాకాల చెక్ డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ సీనియర్ నాయకులు పోతుల నరసింహారావు, ధరావత్ వీరన్న, మాజీ సర్పంచ్ గుగులోత్ శంకర్, సింగు రమేష్ , సురేష్ సిరిమర్తి వెంకన్న, జితేందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మణులు.. స్ఫూర్తినిచ్చే ఘనులు

■ ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించిన నేతాజీ వాకర్స్





**మణుగూరు మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మహిళ మణులు స్ఫూర్తినిచ్చే ఘణులని, నేల నుండి నింగికెగిరే వరకు మహిళలు రాణిస్తున్నారని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ అధినేత ఎన్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ హై స్కూల్లో నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి నాగలక్ష్మి, రామానుజవరం జెడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యశోద, మిషన్ భగీరథ ఏఈ అరుంధతి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అంజిత, ఏఎస్ఐ శాంతి, సాంబయిగూడెం జెడ్పి హైస్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత, మణుగూరు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, రాధిక కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయురాలు సంధ్యలకు నేతాజీ వాకర్స్ శాలువతో సత్కరించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తున్నారని కొనియాడారు. వివక్షకు గురికాకుండా, ఎటువంటి భయాందోళనలకు తావులేకుండా స్వేచ్ఛగా కలలు సాకారం చేసుకున్నప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభించినట్లునని మహిళ మణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రామ్మూర్తి తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, రామిరెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, మాలోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**పాల్వంచ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని పెద్దమ్మగుడికి సమీపంలో ఉన్న ఇంజమూరి సీతామాలక్ష్మి ఫంక్షన్ హాల్ శనివారం పి ఆర్ టి యు మహిళా దినోత్సవ వేడుకలను మండల మహిళా అధ్యక్షురాలు ఎస్ ప్రభావతి డి కరుణ కుమారి, బి ప్రతిమ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ కోరా వైద్యశాలకు చెందిన డాక్టర్ జి లాస్య, డాక్టర్ శ్రీరామ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లాస్య మాట్లాడుతూ ప్రాంతానికి అనేక వైద్య క్యాంపులు ఫ్రీగా నిర్వహించి సమాజంలో ఉచిత వైద్యాన్ని ఇస్తామని ఉపాధ్యాయులకు కూడా తక్కువ ఖర్చుతో వైద్యము అందించి అందరి ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. పిల్లల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలిని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు పాల్గోని మాట్లాడుతూ, మహిళల హక్కులను పరిరక్షించడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం అందరి బాధ్యత అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, వారు భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో విశేషంగా పాత్ర వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరి, కరుణ, కుమారిని వై శ్రీదేవి టీచర్లను ఘనంగా సన్మానించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై సంగమేశ్వర రావు, మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వాసుమల్ల శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, రాంబాబు, శ్రీనివాసరావు, సర్కారు గీత, పద్మ, భవాని, శైలజ, కామేశ్వరి, అనూష, మాధవి, శివ జ్యోతి లతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాలు

**ఖమ్మం నవభూమి మార్చి 8:** ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, రాజకీయంగా ఎన్నో అవరోదాలను అధిగమించి వారు పొందిన అద్భుతమైన నైపుణ్యాలను, విజయాలకు సూచికగా ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, మహిళా సాధికారతే దేశాభివృద్ధి అని మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ సిరి సంపదలు, విజయాలు సిద్ధిస్తాయని అన్నారు. నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటి ప్రపంచంలో నిలవాలని విద్యార్థులలో స్ఫూరిని నింపుతూ అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ. స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జాయ్, కల్పనా చావ్లా వంటి ఎందరో



మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్లో బాలికలు ఆత్మ విశ్వాసం, పోటీతత్వం కలిగి ఉండాలంటూ అన్ని రంగాలలో తీర్చిదిద్దాడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేస్తూ అన్ని రంగాలలో మహిళా సాధికారత సాధించాలని ఆశిస్తూ మహిళలందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత విద్యను అభ్యసించి నిష్ణాతులైన ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ లో తమ సేవలను అందిస్తున్న మహిళలందరిని అభినందిస్తూ అంకితభావంతో తమ వృత్తి నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# గార్లలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**గార్ల, నవభూమి, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం గార్లలో ఘనంగా జరిగాయి. వివిధ రంగాలకు చెందిన మహిళలను ఆయా సంస్థలు ఘనంగా సత్కరించాయి. గార్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పుష్ప కుమారి, శ్వేత, పావని లను ఎస్ఐ రియాజ్ పాష సత్కరించగా స్థానిక మంగపతిరావు భవనం లో ఐద్వా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళా చట్టాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు పాలకులు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని కోరారు. కాగా పిఓ డబ్ల్యూ మహిళా సంఘం సభ్యులు మద్ది వంచలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు ఊకే పద్మ, పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం






**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 8 :** మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర మెమోరి యల్ పాఠశాలలోశనివారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించా రు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవిమాట్లాడుతూకార్యేషుదాసి,కరణేషు మంత్రి,భోజ్జేష్ మాత ఇలాఅన్నిట మహిళ ముందుంటుంది అన్నారు.సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఎంతో ఉన్నత మైన అద్భుతమైన విజయాలు సాధించా లని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి మహిళా శక్తికి ఎదురులేదని నిరూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చెరువుతో రూ.15 లక్షల సిసి రోడ్

**చేగుంట మార్చు 9 నవభూమి-** మెదక్ జిల్లాలోని చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామంలో లిదుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి " 15 లక్షల నిధులతో" సీసీ రోడ్ పనినీ ప్రారంభించినరు ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# బహుముఖ ప్రజ్ఞాశాలి మగువకు అభివందనం

**జూలూరుపాడు, మార్చి 08 (నవభూమి ప్రతినిధి):**-ప్రపంచంలో పారిశ్రామిక విప్లవం తో మనిషి యంత్రాంగ మారిపోయాడు. పెట్టుబడిదారీ సామ్రాజ్యం శ్రమ దోపిడీ మొదలుపెట్టి మనిషిని నిలువు దోపిడి చేస్తున్న కాలంలో 18వ శతాబ్దంలో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు మొదలయ్యాయి. పని గంటలు కుదింపు మెరుగైన జీత భత్యాల కోసం పోరాడి కొంత వరకు విజయం సాధించారు. ఆ రోజులలో మహిళల స్థితి గతులు దారుణంగా ఉన్నాయి.పురుషుల తో సమాన పనికి సమాన వేతనం లేదు.ఇంటా బయట చాకిరితో ఉక్కిరి బిక్కిరైన మహిళలు ఉద్యమ బాట పట్టారు.కొన్ని హక్కులు సాధించారు. ఆ స్ఫూర్తి తో ఐక్య రాజ్య సమితి యాభై ఏళ్ల క్రితం మార్చి ఎనిమిదవ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించింది.నాటి నుంచి ప్రతి సంవత్సరం మహిళల హక్కులు, బాధ్యతలు అవకాశాలు,అభివృద్ధి కోసం జరిగిన కార్య క్రమాలను సమీక్షించి భవిష్యత్ కార్యాచరణకు పూనుకుంటారు. కాల క్రమంలో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని చోట్ల వేడుకలు నిర్వహించి మహిళల ను అభినందించి వేడుకలు జరుపుకుంటారు.దానిలో బాగంగా మండల పరిధిలోని ఘనంగా కార్య క్రమాలు నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ యస్ ఐ బాదావతు రవి ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బంది చింతా సౌజన్య,నాయుడు శైలజ లను శాలువలతో ఎస్సై రవి సన్మానించి అభినందించారు.మిఠాయిలు పంచిపెట్టారు. మహిళలు విధి నిర్వహణలో చూపే ప్రతిభ గురించి ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్,సిబ్బంది సూర్యం,తది తరులు పాల్గొన్నారు.పంచాయతి కార్యాలయంలో కార్యదర్శి ఆదూరి హరిబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పారిశుధ్య కార్మికులు, ఏ ఎన్ ఎం,ఆశా కార్యకర్త, అంగన్ వాడి సిబ్బంది,స్థానిక మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహా రావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్వనేని పుల్లారావు,మిర్యాల కిరణ్ కుమార్, మందా దేవేందర్,మహిళలు ఆనగంటి లక్ష్మి,మంజుల, కడియాల ఉమాదేవి,సునీత,భవాని,ఝాన్సీ, సావిత్రి,రాధా ప్రియాంక,రమ,యశోద,వరలక్ష్మి,సరిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మరొక కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ మండల యోగ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం మహిళలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ యోగ ట్రైనర్ శివరాణి,రాపోలు రమాదేవి, బాలు,పద్మా యోగా అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.









# మనుధర్మానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి
- ఐద్వా, సిఐటియుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**భద్రాచలం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** దేశాన్ని పాలిస్తున్న పాలకులు మనువాద ధర్మం పేరుతో సాంప్రదాయ సంఖ్యల్లో వేసి మహిళలను వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మనుధర్మం కు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి అన్నారు. దేశంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో పాలకులు విఫలం చెందుతున్నారని అన్నారు. దేశంలో బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. బిల్ కీస్ భాను రేపు కేసులో నేరస్తులకు క్షమాభిక్ష పెట్టి సన్మానించడం, దేశానికి ప్రతిష్టాత్మక పథకాలు సాధించిన మహిళ రెజ్లర్ల ఆక్రందనలు, మణిపూర్ మారన హోమం,ఇన్ని జరుగుతున్న బిజెపి పాలకులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం మళ్ళీ మనువాద ప్రమాదపు అంచులకు నెట్టివేస్తున్నట్లు స్పష్టం అవుతుందని అన్నారు. రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో మహిళలు సాధికారత సాధించాలంటే పోరాటాలే మార్గమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ఐక్య పోరాటాల నిర్మించాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా హక్కులకు ఉద్యమించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్యమ స్ఫూర్తితో శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జీలకర్ర పద్మ పిలుపునిచ్చారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించే పద్ధతుల్లో చట్టాలు బలోపేతం చేయాలని అన్నారు. మహిళలకు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో కేవలం నినాదాలకు పరిమితమైందని ఆచరణలో మహిళలను రక్షించే చట్టాలను తయారు చేయడం లేదని అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా ఉద్యమ స్ఫూర్తితో శ్రామిక మహిళల హక్కుల కోసం జరిగే పోరాటాలలో మహిళలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సదస్సుకు ఐద్వా పట్టణ నాయకులు ఉస్తెల జ్యోతి అధ్యక్షత వహించగాఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి,ఏజే గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ దేవి, పట్టణ ఐద్వా ఆఫీస్ బేరర్స్ సుబ్బలక్ష్మి, జి నాగలక్ష్మి, సిఐటియు నాయకులు లలిత, రమాదేవి, పాల్గొన్నారు

# తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు




**రుద్రంపూర్ మార్చి 8 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం హెడ్ ఆఫీస్ వద్ద గల ఎస్సీ ఎస్టీ ఆఫీసు నందు తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమల రాములు, అల్లాడి పాల్రాజ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ నాయకత్వంలో తెలంగాణ మహిళా మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు బడికల పుష్పలత ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సింగరేణి సిఎంపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్ దారా సులోచన హాజరవగా మాల మహానాడు మహిళలందరూ కేకులు కట్ చేసుకుని స్వీట్లు తినిపించుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. మాల మహానాడు కొరకు, మాలల కొరకు ఉద్యమాలు చేసే ఆదర్శ మహిళలందరినీ సన్మానించుకోవడం జరిగింది. మహిళా మాల మహానాడు నాయకురాలు ధారా కావ్య, రమాదేవి, గంధం కల్పన, కొచ్చర్ల కమల రాణి, కుంచె లావణ్య, మాధవి లత, బద్దం స్వర్ణలత, తదితర మాల మహానాడు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# పదవితో పనిలేదు నిరంతరం అందుబాటులో ఉంటా

## మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి





**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:**:దిశ ప్రొటెక్షన్ వెల్ ఫేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత లక్ష్మి. మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని సమాజంలో గౌరవంగా బతకాలని మహిళలందరి ముఖాల్లో చిరునవ్వులు ఉండాలని కోరుకుంటూ మహిళ సాదాకారత కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మరింత కష్టపడతామని పిలుపునిచ్చారు. పదవిలో లేకపోయినా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తమ అభిమాన నాయకురాలు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాపు సీత లక్ష్మి ని శాలువాతో ఘనంగా సత్కరించిన పారిశుద్ధ్య కార్మికులు తాను వర్కర్లకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అని వారి సమస్యలని పరిష్కరించడానికి నాకు పదవితో పనిలేదు నిరంతరం అందుబాటులో ఉంటా అన్నారు.

# విశ్వశాంతిలో మహిళా దినోత్సవ వేడుకలు

- ఉపాధ్యాయులను సత్కరించిన యాజమాన్యం
- సమాజంలో మహిళల కృషి అమోఘం




**సత్తుపల్లి, నవభూమి, మార్చి 8 :** విశ్వశాంతి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. స్వీట్లు అందజేశారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం జరిగిన ఉద్యమ స్ఫూర్తికి గుర్తుగా 1975 సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్ణయించడం జరిగిందన్నారు. అప్పటినుండి క్రమంగా ప్రపంచవ్యాప్తతంగా అన్ని దేశాల్లోనూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులకంటే దీటుగా రాణించడం అభినందనీయమన్నారు. సమాజ పురోగతిలో స్త్రీ పాత్ర అనిర్వచనీయమన్నారు. దేశ చరిత్రలో రాజ్యాలను ఏలిన రాణి రుద్రమ మొదలుకొని, భారతదేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ, అంతరిక్షంలో అడుగుపెట్టిన భారత తొలి మహిళ కల్పనా చావ్లా, భారత్ లో మహిళా విద్యకు ఎనలేని కృషి చేసిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే... ఇలా ఎందరో మహిళలు మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.

# మార్గదర్శకులుగా నిలిచిన మహిళలు



**రుద్రంపూర్ మార్చి 8 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సమాజంలో మార్పునకు మార్గదర్శకులుగా నిలిచిన మహిళలను స్మరించుకుందాం. వారి అంకితభావం, ధైర్యం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తినిస్తున్నాయి .వివిధ రంగాల్లో మహిళల విజయాలు: విద్య, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలు విశేషమైన విజయాలు సాధించారు. రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలు నాయకత్వ పాత్రలను పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపార, పారిశ్రామిక రంగాలలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో ప్రజల పట్ల, వృత్తిపట్ల, అంకితభావం సేవ చేస్తున్న మహిళ బి శంకరమ్మ ఫ్యాన్ ఇండియా సోకియో కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ప్లాంటోరియంలో సైన్స్ సెంటర్ నందు భాస్కర్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఇన్స్పైర్ వుమెన్ పురస్కారం 2025 దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన మహిళలకు 23 మంది మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న బి శంకరమ్మ కు సినీ హీరో సుమన్ తల్వార్ ప్రముఖ సినీనటి దివ్యవాణి చేతులు మీదుగా ఇన్స్పైరింగ్ ఉమెన్ జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ విశిష్ట సేవలు అందించిన వారికి మహిళా దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలియజేశారు అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ బాధ్యత మరింత పెరిగిందని ప్రజలకు మరిన్ని సేవలందించాలని రానున్న దినాల్లో ఇంకా గొప్ప పురస్కారాలు అందుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువుల బాల రెడ్డి, రొయ్యూరు శేష సాయి ధారావత్ బాల్సన్ నాయక్, కే శెట్టి కుమార్, గంజి నరసింహారావు, మహాలక్ష్మి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేష్ ఖని వీకే ఓసిపిని

# ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి సంస్థ ద్వారానే నడిపించాలి

- ఐఎన్టియుసి నాయకులు డిమాండ్



**రుద్రంపూర్ మార్చి 8 నవభూమి:** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా పరిధిలో లో గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించాలని, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, జి.ఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ శాలెం రాజు ను ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వి.కే, ఓసి ప్రాజెక్ట్ ప్రైవేట్ పరం చేయకుండా సింగరేణి సంస్థ ద్వారానే ప్రారంభించాలని ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబాలు ఎదురుచూస్తున్నారు. అలాగే ఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు, ఫేస్-1 అనుమతులు వచ్చి చాలా రోజులు అవుతున్న త్వరలో ఫేస్-2 పర్మిషన్ వస్తదని, అది ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా ఓబి వెలికి తీయడంతో పాటు బొగ్గు ఉత్పత్తి పనులు కూడా ప్రైవేట్ కాంట్రాక్టు కు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఉద్యోగులంద దీంతో పాటు డిప్యూటేషన్ మీద సత్తుపల్లి కి వెళ్లిన, ఇతర ఏరియాలకు వెళ్లిన ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఓసిపి త్వరగా స్టార్ట్ చేస్తూ సత్తుపల్లి లో ఉన్న ఉద్యోగులందరినీ త్వరగా వెనక్కి వచ్చే విధంగా చూడాలని, వెంకటేష్ ఖని మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు సింగరేణి సంస్థ ద్వారానే నడపాలని ప్రైవేట్ పరం చేసినచో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా ఆందోళనలను చేపడతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, శనగరపు కుమార్, కే నట్రాజ్, బ్రాంచ్ నాయకులు, కాసర్ల సమ్మయ్య, గోల్కొండ నవీన్, ఎం కొమురయ్య, కలవల శ్రీనివాస్, నాయకులు వై.శంకర్రావు, నాగ మోహన్, ఎస్డి.యాకుబుద్దీన్, పృథ్వీ సాయి బాబుదిన్, కే కుమార్, కాజా పాషా, కొప్పుల కుమార్, శ్రీహరి, క్రాంతి కుమార్, సత్యనారాయణ, జడల చంద్రశేఖర్, ఎర్రబల్లీశ్వరరావు, సాంబమూర్తి, సాంబయ్య, రామస్వామి, సంపత్ కుమార్, భరత్, లెనిన్ బాబు, బి.ప్రసాద్, చిరంజీవి, కొండలు, ఎన్.శంకర్, డి.శ్రీనివాస్, ఈ శ్రీనివాస్, వీరన్న, జాడి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రచయిత్రి చిట్టే లలితకు ఘన సన్మానం



**భద్రాచలం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి చిట్టే లలితకు ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు సాహితీ సేవలను ప్రస్తావించి ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి, తెల్లం సీతమ్మ, కేతినేని రాధిక, సంధ్య, నూర్జహాన్, లక్ష్మీకాంతమ్మ, వెంకటరెడ్డి, గంగాభవాని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు హై కేపాసిటీ ట్రాన్స్ఫార్మర్‌లు ఏర్పాటు





**కొత్తగూడెం మార్చి 8,నవభూమి ప్రతినిధి:**-వేసవిలో నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి చుంచుపల్లి మండలంలో విద్యుత్ వినియోగం అధికంగా వున్నా ప్రాంతాలలో ఇప్పటివరకు 100కెవిఎ ట్రాన్స్ ఫార్మర్లు అయిదు 160కెవిఎ ట్రాన్స్ ఫార్మర్లు ఒకటి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసినారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ సార్ చేతుల మీదిగా బైపాస్ రోడ్ లో, చుంచుపల్లి తండాలో ట్రాన్స్ ఫార్మర్లను ఛార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజనల్ ఇంజనీర్ రంగస్వామి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ హేమ చంద్ర బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నర సింహారావు, చుంచుపల్లి మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు .

# పది సంవత్సరాల అధికారంలో ఏం వెలగబెట్టారు..

- నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యల పరిష్కరించండని అడుగుతున్నారు



**చర్ల మార్చి 8 నవభూమి ప్రతినిధి:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించని బిఆర్ఎస్ పార్టీ కి చర్ల మండల ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదు. ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఓట్ల కోసం జరుగుతున్న రాజకీయ కుట్రలను చర్ల మండల ప్రజలు గమనించాలి. ప్రజలు ఆలోచించి బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇస్తే నిత్యము ప్రజా సమస్యపరిష్కారం కోసం పని చేస్తుందిబహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, చర్ల మండల కేంద్రంలో ని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో చర్ల బీఎస్పీ నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పార్టీ భద్రచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు వారు ఇస్తున్న పేపర్ స్టేట్ మెంట్ లు ఎంతో హాస్యాస్పదంగా ఉంటున్నాయని, ఎంతో ఆశ్చర్యాన్ని కూడా కలిగిస్తున్నాయని అన్నారు. ఈతవాగు బ్రిడ్జ్ కట్టాలని సాయిబాబ టెంపుల్ కు వెళ్లే రోడ్డు వేయాలని ఏకలవ్య పాఠశాల నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని డిగ్రీ కాలేజ్ నిర్మించాలని ఇప్పుడు బిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గత పది ఏళ్లు ప్రజలు మీకు అధికారం ఇస్తే మీరు మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఈ సమస్యల పరిస్కారం చెయ్యలేకపోయిందని బిఆర్ఎస్ నాయకత్వాన్ని కొండా చరణ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లు పరిపాలనలో వుండి కూడా ఎందుకు చర్లమండల ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు మీరు చెప్పే మాటల్లోనే మీరు ఇచ్చే పేపర్ స్టేట్ మెంట్ల లోనే మీరు ఈ చర్ల మండల ప్రాంతానికి ఏమి చెయ్యలేదన్న విషయం సాక్షాలుగ నిలుస్తున్నాయి. అధికారం ఉన్నపుడు ఈ ప్రజా సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు ఇంకెన్నాళ్లు ఈ మాయమాటలతో ప్రజల్ని మోసం చేస్తారని, పది సంవత్సరాల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యల పరిష్కరించండని అడగటం సిగ్గుచేటని మండి పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించని బిఆర్ఎస్ పార్టీ కి చర్ల మండల ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదు అని నొక్కి చెప్పారు ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి విమర్శించారు ఓట్ల కోసం జరుగుతున్న రాజకీయ కుట్రలను ప్రజలు గమనించాలని అన్నారు. మండల ప్రజలు ఆలోచించి బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తుందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా సాంబయ్య పార్టీ నాయకులు ఐనవోలు శ్రీను, బత్తుల నాగేంద్ర, బోడా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి





**పరిగి,మార్చి 8 (నవభూమి)** దోమ మండల పరిధిలోని రాకొండ,బ్రాహ్మణపల్లి పెద్ద తండా,బ్రాహ్మణపల్లి,గొట్ల చెల్క తండా మొదలైన గ్రామాలలో శనివారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలసి రాకొండ గ్రామంలో ఎంజీఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా 5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో 6లక్షలు బ్రాహ్మణపల్లి గ్రామంలో 9లక్షలు ,గంజిపల్లి గ్రామంలో 6లక్షలు ,గొట్ల చెల్క తండాలో 4లక్షలు దిర్సంపల్లి తండాలో 4లక్షలు,కొండాయిపల్లి గ్రామంలో 5లక్షలు,బట్లచందారం గ్రామంలో 3లక్షలు, మల్లేపల్లి గ్రామంలో 4లక్షలు సి ఆర్ ఆర్ నిధులు 4లక్షలు దాదాపూర్ గ్రామంలో 9లక్షలు, సి ఆర్ ఆర్ నిధులు10 లక్షలు,కొత్తపల్లి గ్రామంలో 4లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రామాలు తండాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శాంత కుమార్, ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, అంతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్, మొదలయ్య గౌడ్,శంకర్ నాయక్,రాఘవేందర్ రెడ్డి,రవి, ప్రేమ్ చాపల లక్ష్మయ్య, చాపల వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, కే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర అపారం
- మహిళల అభ్యున్నతికి సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలైతేనే వారికి న్యాయం

**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 8, నవభూమి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి శ్రీమతి వడ్డేపల్లి సునీత దేవి అధ్యక్షత వహించగా, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ఎనిమిది మంది మహిళలు శ్రీమతి కె. గిరిజ (స్కూల్ అసిస్టెంట్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్), శ్రీమతి ఆంగోతు పద్మ (అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్), ఆర్. రమాదేవి, తప్పెట్ల కళ్యాణి, ఎస్. రమాదేవి (ఆర్టీసీ ఉద్యోగి), దండెం మణి ప్రసన్న (జూనియర్ అసిస్టెంట్, ఏసీటీవో కార్యాలయం), మునిసిపల్ స్లీపర్ శ్రీమతి పుచ్చకాయల లక్ష్మి, విమలను సన్మానించారు ఈ సందర్భంగా మహిళా ప్రతినిధి సునీత గారు మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలైతేనే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే, అత్యాచారాలు, భ్రూణహత్యలు ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని, మాటల్లో కాకుండా చేతల్లో ప్రభుత్వాలు పని చేస్తేనే మార్పు సాధ్యమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, అధ్యక్షులు ఎన్. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పులి దామోదర్, మేడ వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, పెద్ది వెంకన్న, బిక్షం, పగడయ్య, మద్దెర్ల రాజన్న, నరసింహారావు, దేవేందర్ రెడ్డి, దేవ్ సింగ్, మోహన్, ప్రభాకర్, సాగర్, గోనే శ్యామ్ రావు, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఆవిష్కరించిన షీ టీమ్ యస్ఐ రమాదేవి





**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి చేతక్ షోరూం లో సరికొత్త మోడల్స్ 350,3502 లను కొత్తగూడెం షీ టీం యస్ ఐ రమాదేవి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలుష్య నివారణ లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు చేపడుతున్న సాయి అంజన బజాజ్ యాజమాన్యాన్ని అభినందించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని ఉపయోగించుకుని ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ద్వారా కాలుష్య నివారణ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాయి అంజన మోటార్స్ అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో విశిష్టతలు కలిగిన 2 మోడల్స్ ఒకేసారి అందుబాటులోకి వచ్చాయి. ఈ బైక్స్ ఒకసారి ఛార్జ్ చేస్తే 153 కి మైలేజ్,లగ్జరీ కార్లలో ఉండే అత్యాధునిక ఫీచర్లు ఈ బైక్స్ సొంతమన్నారు.

## బంజారాల జాతరలో పాల్గొన్న లేళ్ల వెంకటరెడ్డి



**జూలురుపాడు, మార్చి 08 (నవభూమి ప్రతినిధి):**–మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ భీమ్లా తండాలో శనివారం బంజారాల పాండు సాధు జాతర నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళవెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సాంప్రదాయ వేడుకలలో భక్తి యుతంగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు,నవీన్ రాథోడ్,నిమ్మటూరి కనకయ్య,మిర్యాల కిరణ్ కుమార్,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి–నవభూమి–** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలోని సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగా, ఆలిగా ఉంటూ మానవుడి మనుగడకు అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం





**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళా అభ్యున్నతి కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నిరంతర కృషి సాగిస్తుందన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం మహిళా కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ,సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, స్త్రీ లేనిదే సమాజ పురోగతి లేదని, స్త్రీ దైవంతో సమానమని తల్లిగా, చెల్లిగా, అక్కగా, స్త్రీలను గౌరవించాలని ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ శక్తి కీలకమని, శ్రీ లేనిదే కుటుంబ వ్యవస్థ లేదని, స్త్రీ ఔన్నత్యాన్ని కొనియాడారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నను నాయకులు పూలమాలలు వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సత్యభామ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కొల్లు పద్మ, రుక్మిణి, భద్రమ్మ, తాటి పద్మ , అనూష, రమాదేవి, హేమ,వాణి రెడ్డి ,పుష్ప , స్వాతి రెడ్డి ,దివ్య, సుప్రియ, విద్య, విజయలక్ష్మి ,పుష్ప, శాంతి ఉమా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీతాంబరం, సుందర్ రాజ్, కనకరాజు, జానీ భాష ,హరి సింగ్, బాల ప్రసాద్, కనుకుంట శ్రీనివాస్, వాసు, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే ఆదినారాయణ





**దమ్మపేట మార్చు 8 నవభూమి:** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాలను శనివారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు విద్యా విధానాన్ని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి హాస్టల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే మంచినీటి సమస్య పరిష్కారం కోసం బోరు మంజూరు చేసిన సందర్భంలో త్వరలో మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్యకు ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు ప్రధాన రహదారి నుంచి హాస్టల్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి వసతులు కల్పిస్తానన్నారు. నెలలో రెండవ శనివారం సందర్భంగా విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చే విద్యార్థులను ప్రోత్సహించి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించారు.

## జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా



**ఖమ్మం, నవభూమి మార్చి 8:** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, శెట్టి రజినీకాంత్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, రవి, పానకాలరావు, ఆంతోటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, కృష్ణారావు, నగేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, శ్రీదర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.